
GHMC
hmda
TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595



# క్రైమ్ మిర్రర్®

Voice of Anti Corruption

## తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 27-3-2026 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


## దళిత యువకుడి మృతి కాదుడ హత్యేనా..?

# పోస్టుమార్టం రిపోర్ట్‌పై ఉత్కంఠ

- కుటుంబానికి చెప్పకుండా ఆసుపత్రికి ఎందుకు తీసుకెళ్లారు?
- మద్యం పేరుతో పిలిచి ప్రాణం తీశారా..? ఏం దాచిపెడుతున్నారు..?
- మృతదేహంపై గాయాలు ఉన్నట్టు గుర్తింపు--నిజం బయటపడుతుందా..?
- ప్రభు కిరణ్ మృతి వెనుక అసలు కథ ఏమిటి..?
- పోలీసులు విచారణ పారదర్శకంగా సాగుతుందా..? లేక వత్తిళ్లకు లోనవుతార..?
- ఒక వేల హత్య అయితే నిందితులను ఎవరు కాపాడుతున్నారు..?
- దళిత యువకుడి మృతిపై మండల వ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు
- న్యాయం కోసం ఉద్యమానికి సిద్ధమవుతున్న ఎమ్మార్పీఎస్
- విచారణ పార దర్శకంగా ఉండాలని పోలీసులను కోరిన ఎమ్మార్పీఎస్
- న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తాం
- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగల్ల బుచ్చేంద్ర మాదిగ



7లో

## వ్యవసాయాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి

- అఖిల భారత కిసాన్ మజ్దూర్ సభ (ఏఐకేఎంఎస్)
- కేంద్ర కార్యనిర్వహకవర్గం
- వేములపల్లి వెంకట్రామయ్య
- ఏఐకేఎంఎస్ జాతీయ అధ్యక్షులు
- కామ్రేడ్ ఆశిష్ మిట్టల్ జాతీయ ప్రధాన కార్యదర్శి
- రబీందర్ సింగ్ పాటియాలా జాతీయ నాయకులు

4లో

## నల్సార్ యూనివర్సిటీలో గంజాయి కలకలం..

**రోడ్డు ప్రమాద ఘటనతో వెలుగులోకి**

శామీర్‌పేటలోని నల్సార్ యూనివర్సిటీలో గంజాయి నెట్‌వర్క్ వెలుగులోకి వచ్చింది. గత నెలలో ఈ యూనివర్సిటీ విద్యార్థి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన తాజాగా కొత్త మలుపు తీసుకున్నది. యాక్సిడెంట్‌లో మృతి చెందిన విద్యార్థి జేబులో నుంచి గంజాయి ప్యాకెట్ మాయమైనట్టు పోలీసులు గుర్తించారు. ఈగల్ టీం విచారణలో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ప్రమాదం విషయంలో గతంలో నమోదైన కేసుతో పాటు తాజాగా మరో నలుగురు విద్యార్థులపై కేసు నమోదైంది. ఫిబ్రవరి 21వ తేదీ రాత్రి శామీర్‌పేట నుంచి నల్సార్ యూనివర్సిటీ వైపు విద్యార్థులు ప్రియాంశు కుమార్ మీనా, సాక్షం, గోపీచంద్ బైక్‌పై వెళ్తున్నారు.ఈ క్రమంలో విద్యార్థులు బైక్‌పై నుంచి కింద పడిపోగా, సాక్షం తల పై నుంచి మరో ట్రక్కు (హెచ్ఆర్ 55బీఏ 9774) వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మరో ఇద్దరు గాయపడ్డారు. ఈ విషయంపై నల్సార్ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ జీ మల్లికార్జున్ శామీర్‌పేట్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనలో విద్యార్థులు గంజాయి వాడినట్టుగా ఈగల్ టీమ్‌కు సమాచారం అందింది. ఈ క్రమంలో వారి దర్యాప్తులో పలువురు విద్యార్థులకు గంజాయి అలవాటు ఉన్నట్టు గుర్తించారు.



## బాలుడి కన్నుగుడ్డు పెకిలించిన వీధి కుక్కలు..

**భువనగిరిలో హృదయవిదారకం**

యాదాద్రి భువనగిరి: యాదాద్రి భువనగిరి జిల్లాలో వీధికుక్కలు బీభత్సం సృష్టించాయి. గురువారం భువనగిరి పట్టణంలోని తారకరామానగర్‌లో చిన్నారులపై దాడిచేసి కన్నుగుడ్డు పీకేసిన హృదయ విదారక ఘటన చోటుచేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తారకరామానగర్‌లో నివాసముంటున్న రాహుల్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఆయన కుమారుడు ప్రియాంశ్.. ఇంటి ఆరుబయట ఆడుకుంటున్న క్రమంలో కుక్కలగుంపు ఒక్కసారిగా బాలుడిపై దాడికి పాల్పడ్డాయి.తెలంగాణ పర్యాటకం ఈ ఘటనలో రియాన్స్ కన్నుగుడ్డు ఊడి బయటపడింది. దీంతో బాలుడు నొప్పి భరించలేక అల్లాడిపోగా.. వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం హైదరాబాద్‌లోని యశోద హాస్పిటల్‌కు తరలించారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలి

**యాదాద్రి జిల్లా , మార్చి 26, క్రైమ్ మిర్రర్ :**

యాదాద్రి జిల్లాలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న మౌళిక వసతుల పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మినీ మీటింగ్ హాల్ లో భువనగిరి మండలంలోని సింగన్నగూడెం, బీబీనగర్, వంగపల్లి, నారాయణపూర్, పోచంపల్లి, జిబిలకపల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మౌళిక వసతులపై జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, హౌసింగ్ అధికారులతో కలసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ... డబుల్ బెడ్, ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ఇంకా ఏఏ పనులు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రస్తుతం జరుగుతున్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అన్ని పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసేందుకు చర్యలు తీసుకోవాలని, ప్రతి ఇంటికి సంబంధించిన పనులను త్వరగా పూర్తిచేసి ఉపయోగం లోకి తేవాలన్నారు.



# దళిత యువకుడి మృతి కాదుడ హత్యేనా..? పోస్టుమార్టం రిపోర్ట్‌పై ఉత్కంఠ

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి మార్చి 26:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం లింగాపూర్ గ్రామంలో దళిత యువకుడు నాయికోటి ప్రభు కిరణ్ (20) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందడం తీవ్ర కలకలం రేపింది. ఈ ఘటనపై పలు అనుమానాలు వ్యక్తమవుతుండగా, "ఇది సాధారణ మృతి కాదుడ హత్యేనా?" అనే ప్రశ్నలు మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ప్రభు కిరణ్‌ను గ్రామానికి చెందిన శివ శంకర్ గౌడ్ మద్యం సేవించేందుకు తీసుకెళ్లినట్లు సమాచారం. అయితే రాత్రి సమయంలో ఏమి జరిగిందన్నది ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వకుండా ప్రభు కిరణ్‌ను ఆసుపత్రికి తరలించడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. అసలు ప్రభు కిరణ్ మరణం విషయంలో "ఏం దాచిపెడుతున్నారు..?" అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. మృతదేహంపై గాయాలు ఉన్నట్టు గుర్తించడంతో ఈ ఘటన మరింత అనుమానాస్పదంగా మారింది. "మద్యం పేరుతో పిలిచి ప్రాణం తీశారా..?" అంటూ పలువురు గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోస్టుమార్టం నివేదికపై ఉత్కంఠ నెలకొంది. నిజం బయటపడుతుందా..? లేక మరుగున పడుతుందా..? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో పోలీసులు విచారణ పారదర్శకంగా సాగిస్తారా..? లేక వత్తిళ్లకు లోనవుతారా..? అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఒకవేళ ఇది హత్యగా తేలితే నిందితులను ఎవరు కాపాడుతున్నారన్న ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. దళిత యువకుడి మృతిపై మండల వ్యాప్తంగా ఆగ్రహ జ్వాలలు ఎగసిపడుతున్నాయి.



న్యాయం కోసం ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి సిద్ధమవుతోంది. ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ గురువారం కుటుంబ సభ్యులను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా బుచ్చేంద్ర మాట్లాడుతూ... ఈ ఘటనపై సమగ్ర, నిష్పక్షపాత విచారణ జరిపి బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పోస్టుమార్టం, ఫోరెన్సిక్ నివేదికలు పారదర్శకంగా నిర్వహించాలని కోరారు. న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ అనుమాన పరిస్థితిలో మృతి చెందిన ప్రభు కిరణ్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఎమ్మార్పీఎస్ అండగా ఉంటుందని బుచ్చేంద్ర మృతుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. ఈ ఘటనతో ప్రభు కిరణ్ కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఎదిగిన కుమారుడిని కోల్పోయిన కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఎమ్మార్పీఎస్ బృందం కుటుంబాన్ని పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చింది. ఈ కార్యక్రమంలో గంధగళ్ళ వీరయ్య మాదిగ, కొర్వోల్ శ్రీహరి, పొట్లగళ్ల శంకర్ తదితరులు, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

**-చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కరపత్రం విడుదల...**

**-బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్**

**చౌటుప్పల్, మార్చి 26, క్రైమ్ మిర్రర్ :** బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీ రాందేవ్ అన్నారు. ఓబీసీ సమస్యల పైన మార్చి 30,31న జరగబోయే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గురువారం చౌటుప్పల్ బస్టాండ్ వద్ద ఉన్న సాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఎస్సీ,ఎస్టీ, బీసీ సంఘం నాయకులు కరపత్రములు విడుదల చేశారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ.. బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణయ్య, బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ ల ఆధ్వర్యంలో బీసీ సమస్యల పరిష్కారం కోసం జాతీయ సెమినార్,జంతర్ మంతర్ వద్ద ధర్నా జరిగే కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలని అన్నారు. చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, అలాగే ఎస్సీ,ఎస్టీ, బీసీ జనాభా దమాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. బీసీ రక్షణ చట్టం ఏర్పాటు చేయటంతో పాటు, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని అన్నారు. జన గణనలో కుల గణన చేయాలని,దేశవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ అమలు చేయాలనన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులలో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.దేశంలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గవర్నమెంట్ సంస్థల్లో ప్రైవేటీకరణ నిషేధించాలని, బీసీ క్రిమిలేయర్ ను ఎత్తివేయాలని, ప్రమోషన్లలో రిజర్వేషన్లు వర్తింపజేయాలన్నారు. బీసీలంట్లే కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే చూస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగాలలో బీసీలు 7 శాతం లేకపోవడం సిగ్గుచేటన్నారు. రాజకీయంగా కూడా 12 శాతం దాటలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏమో బీసీలకు స్థానిక సంస్థల 42% రిజర్వేషన్ అని చెప్పి దాన్ని అమలు చేయకుండా తుంగలోకి తొక్కిందన్నారు. బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన బడ్జెట్లో 62% శాతం ఉన్న బీసీలకు 3 శాతం నిధులు కేటాయించడం దుర్మార్గమన్నారు. బీసీల సత్తా ఐక్యతను రానున్న రోజుల్లో ఈ ప్రభుత్వం చూస్తాదని హెచ్చరించారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పైన ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న పార్లమెంటులో ప్రవేట్ బీసీ బిల్ పెట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సంక్షేమ హాస్టలకు సొంత భవనాలను నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజిక వేత్త ఉద్యమకారుడు బెల్లి చంద్రశేఖర్, బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలకల శ్రీనివాస్,దాసరి లవ్లేష్, దాసరి శ్రీనివాస్, గోగు లింగం, బెల్లి మధుకర్,మహేష్, నరారి మల్లేష్, వీరయ్య, సైదుల్ గౌడ్, విగ్నేష్, సత్తయ్య, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు పెన్షన్ పెంపు కోసం జిల్లా వ్యాప్తంగా సంఘీభావం

**మంచిర్యాల, 26,మార్చి (ప్రజా జ్యోతి):** గత 28 సంవత్సరాలుగా పెంపుదలకు నోచుకోని బొగ్గు గని పెన్షనర్లకు పెన్షన్ పెంపు చేయాలని డిమాండ్ చేస్తూ న్యూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న దేశవ్యాప్త ధర్నాకు మద్దతుగా, ఈ నెల 30న మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తా వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ధర్నాలో సింగరేణి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మంచిర్యాల పట్టణంలోని 51వ డివిజన్ లక్ష్మీనగర్‌లో జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సమావేశం అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఆమోదించిన తీర్మానాల వివరాల ప్రకారం.. 28 ఏళ్లుగా పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్‌ను కరువు భత్యంతో కలిపి కనీసం 50 శాతం పెంచాలని, 1989లో జరిగిన కోల్ మైన్స్ పెన్షన్ ఒప్పందాన్ని తక్షణమే సవరించాలని, జంతర్ మంతర్ వద్ద జరుగుతున్న ధర్నాకు సంఘీభావంగా మార్చి 30న ఐబీ చౌరస్తా వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని తీర్మానించారు. అదేవిధంగా సిపిఎం ఆర్ ఎస్ హెల్త్ కార్డు ద్వారా .25 లక్షల వరకు వైద్య సదుపాయాలు కల్పించాలని, 2016 నుండి అమల్లోకి వచ్చిన గ్రాట్యుటీ సీలింగ్ 20 లక్షలు చెల్లించాలని, అర్హులైన విశ్రాంత ఉద్యోగులకు ఆసరా పెన్షన్లు, వైట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఆరోగ్యశ్రీ కార్డులు అందించాలన్నారు. ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను స్వంత ఇల్లు లేని విశ్రాంత ఉద్యోగులకు కేటాయించాలని తదితర సమస్యలపై ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్‌లో డ్రైవర్లకు కంటి పరీక్ష శిబిరం

**మంచిర్యాల,** రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ బన్సీలాల్ ఆధ్వర్యంలో చెన్నూర్ బస్ స్టాండ్ ప్రాంతంలో ఆటో, ట్యాక్సీ, లారీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్ష శిబిరంను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డీసీపీ భాస్కర్, ఏసీపీ వెంకటేశ్వర్లు సందర్శించి డ్రైవర్లను ఉద్దేశించి మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో స్పష్టమైన చూపు అత్యంత ముఖ్యమని, ప్రతి డ్రైవర్ సమయానుకూలంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో సుమారు 150 మంది డ్రైవర్లు పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. వీరిలో 24 మందికి ఉచితంగా కళ్లద్దాలు అందించగా, 5 మందిని కంటి శస్త్రచికిత్స కోసం ఎంపిక చేసి పంపించారు.

# వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని పెంచికల్ పేట్ మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ సమీపంలో గురువారం ఎస్సై అనిల్ కుమార్ వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్సై అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు సరైనధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని,మైనర్లకు తల్లిదండ్రు లు మైనర్లకు ఇవ్వవద్దని, అన్నారు సరైన ధ్రువ పత్రాలు , నంబర్ ప్లేట్లు లేని వాహనాలు రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు.అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇది ప్రజా ప్రభుత్వమ లేక అరెస్టుల ప్రభుత్వమ

డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్

**సంస్థాన్ నారాయణపురం, మార్చి 26(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న డివైఎఫ్ఐ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు దొంతగొని అమరేందర్ ని అక్రమంగా అరెస్టు చేయడం జరిగింది. అక్రమ అరెస్టులను నిరసిస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో పెట్టిన ఎట రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇలాంటి ఉద్యోగాలను భర్తీ చేయని ఈ ప్రభుత్వం నిరుద్యోగులకి 4,000 నిరుద్యోగ భృతి ఇస్తానని ఇప్పటికి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కూడా ఒక రూపాయి కూడా నిరుద్యోగునికి వచ్చిన దాఖలాలు లేవు వాటితో పాటు నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం వీటన్నిటిని ఇస్తా అని చెప్పి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షపాతిగా వ్యవహరిస్తూ ఉంది కావున తక్షణమే ఉద్యోగ భర్తీలే కానీ, నిరుద్యోగులకు 4000



కానీ, రాజీవ్ యువ వికాసం కానీ, తక్షణమే ఇవ్వాలని చెప్పి డివైఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నం లేనియెడల భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు తీసుకుని మీ ప్రభుత్వాన్ని గద్దెదించేంతవరకు నిరుద్యోగుల పక్షాన డివైఎఫ్ఐ పోరాడుతుందని ఈ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నాం.

# శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు..!

- మొత్తం హుండీ ఆదాయం 48 వేల 549 రూపాయలు..
- గత సంవత్సరం కంటే రెట్టింపు ఆదాయం
- ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాల కోసం కృషి చేస్తాము
- దేవాలయం చైర్మన్ బ్రేమ్మదేవర విద్యాసాగర్ వెల్లడి

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** నల్గొండ జిల్లా, వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో హుండీ ఆదాయం లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవస్థానం అధికారులు, దేవాలయం అర్చకులు మణిశర్మ, గ్రామ పెద్దలు, భక్తుల సమక్షంలో హుండీని తెరిచి లెక్కింపు చేపట్టారు. ఈ సందర్భంగా భక్తులు సమర్పించిన నగదు, నాణేలు వంటి కానుకలను వేరు చేసి నమోదు చేశారు. దేవాలయం చైర్మన్ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారంగా... ఈసారి హుండీ ద్వారా 48 వేల 549 రూపాయల ఆదాయం లభించినట్లు తెలిపారు. గత సంవత్సరం జాతరలో 24 వేల 411 రూపాయల ఆదాయం లభించినట్లు తెలిసిందే. అయితే ఇటీవల ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, ఉత్సవాల నేపథ్యంలో



భక్తుల రద్దీ పెరగడం వల్ల ఆదాయం కూడా రెట్టింపు గణనీయంగా పెరిగిందని పేర్కొన్నారు. హుండీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సదుపాయాల కల్పనకు వినియోగించనున్నట్లు అధికారులు తెలిపారు..ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ కొంకపాక మృతుంజయ్ శాస్రి, దేవాదాయ ఇన్స్పెక్టర్ సంతోష్ రెడ్డి, గ్రామ సర్పంచ్ పిల్లల సందీప్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వరాజ్య లక్ష్మీ, ధర్మకర్తలు లింగయ్య, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి, ఆదర్శప్రాయుడు ధర్మభిక్షం



- సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలి
- బీసీ నేత ధనుంజయ నాయుడు డిమాండ్

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల :** సూర్యాపేట జిల్లాకు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు, మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం పేరు పెట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు డిమాండ్ చేశారు. గురువారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల ప్రధాన కూడలిలో దివంగత నేత బొమ్మగాని ధర్మభిక్షం 15 వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం అలాగే ఆ తరువాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ పోరాటం లో పాల్గొని అసమాన పోరాటాల ద్వారా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిలిచిన ధీరుడు అని అట్టడుగు వర్గాల కుటుంబాల పిల్లలు చదువుకోవాలనే ఆకాంక్షతో సూర్యాపేట కేంద్రంగా ప్రత్యేక హాస్టల్ ఏర్పాటు చేసి దాతల నుంచి విరాళాలు సేకరించి అట్టి సొమ్మును పేద కుటుంబాల పిల్లల చదువు కోసం వినియోగించి ఎందరినో గొప్ప వ్యక్తులుగా శక్తులుగా తీర్చిదిద్ది తన యావత్ జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసి మూడుసార్లు శాసనసభ్యుడిగా రెండుసార్లు పార్లమెంటు సభ్యుడిగా గెలిచినప్పటికీ చిల్లిగవ్వ ఆస్తి సంపాధించకుండా నిరాడంబ జీవితం గడిపిన బొమ్మగాని ధర్మభిక్షం పేరు సూర్యాపేట జిల్లాకు పెట్టడం ఎంతైనా సముచితంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కత్తి శ్రీనివాసరెడ్డి, ముళ్ళ జానయ్య , చిలకరాజు శ్రీను, కొమ్మరాజు వెంకట్, కొప్పు లక్ష్మీనారాయణ గౌడ్ ,బీసీ సంఘం నాయకులు ముత్యాల భాస్కర్, బుడిగె చంద్రయ్య గౌడ్, చామకూరి వీరయ్య గౌడ్ ,బత్తిని శ్రీనివాస్ గౌడ్ దొంతగాని వెంకటేశ్వర్లు గౌడ్, బండి శ్రీనివాస్, అనిల్ ,కొండ రాము గౌడ్ కిషన్ తదితరులు పాల్గొన్నారు.



# సాంబశివుని కి నివాళులర్పించిన

చిట్యాల మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఉద్యమాల యుద్ధభేరి సాంబశివుని వర్ధంతి సందర్భంగా గోకారం స్టేజి వద్ద స్తూపానికి పూలమాలవేసి నివాళులర్పించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు చిట్యాల మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం మాజీ ఉపసర్పంచ్ ఏర్పుల నరసింహ వార్డు సభ్యులు కురు యాదయ్య సాగర్ల నాగరాజు నివాళులర్పించినారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా దేప శ్యామసుందర్ ముదిరాజ్

**చౌటుప్పల్, మార్చి 26, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ మండలం, దండు మల్కాపూర్ గ్రామంలోని దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్గా దేప శ్యామసుందర్ ముదిరాజ్ నియామకమయ్యారు. దేవాలయ ధర్మకర్తలుగా దౌడి లింగస్వామి , సిల్వర్ శంకర్ , జెరిపోతుల అఖిల మహేందర్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానం నూతన చైర్మన్ దేప శ్యాంసుందర్ ముదిరాజ్ మాట్లాడుతూ... ఈ కమిటీని నియమించడానికి సహకరించిన స్థానిక శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి,మాజీ జడ్పీటీసీ సభ్యులు చిలుకూరి ప్రభాకర్ రెడ్డి కి , యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు పబ్బు రాజు గౌడ్ కి,ఉప సర్పంచ్ మీసాల నర్సింహకి,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుక్క రవీందర్ కి, ప్రజాప్రతినిధులుకు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, గ్రామ ప్రజలకు తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాలయ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా శ్రాయశక్తుల కృషి చేస్తానని తెలిపారు.



# వ్యవసాయాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఖమ్మంలో జరిగిన అఖిల భారత రైతు కూలీ సంఘం(ఎఐకెఎంఎస్) జాతీయ కమిటీ విలేకరుల సమావేశంలో అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ అధ్యక్ష కార్యదర్శులు వేములపల్లి వెంకట్రామయ్య, అశీష్ మిట్టల్, జాతీయ నాయకులు రబీందర్ సింగ్ పాటియాలా(పంజాబ్) పాల్గొని మాట్లాడారు. అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) కేంద్ర కార్యనిర్వహకవర్గ సమావేశం మార్చి 25, 26 రెండు రోజులు ఖమ్మంలో జరిగింది. ఈ సమావేశంలో "వ్యవసాయాన్ని కాపాడండి దేశాన్ని రక్షించండి" అనే నినాదంతో వ్యవసాయక విప్లవానికి ప్రజల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సెప్టెంబరు నెలలో ఖమ్మంలో జరుగు అఖిలభారత రైతు కూలీ సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విదేశీ సంస్థలతో సహా కార్పొరేట్ లాభాలను పెంచుకోవడానికి రైతాంగాన్ని, వారి జీవనాధారాలను కేవలం అనుబంధాలుగా, వనరులుగా మార్చి, బలహీనపరిచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం తీవ్రతరం చేస్తున్న దాడులపై ఈ సమావేశంలో సవివరంగా చర్చించడం జరిగింది. జాతీయ ఉపాధి హామీ పథకం స్థానంలో తీసుకువస్తున్న వీబీ రామ్ జీ చట్టాన్ని కేంద్ర కార్యవర్గం తీవ్రంగా వ్యతిరేకించి తీర్మానాలను ఆమోదించింది. గ్రామ సభలు ఉద్యోగాలను నిర్ణయించి, కేంద్రం చెల్లింపులు చేసే పాత డిమాండ్ ఆధారిత చట్టానికి భిన్నంగా, ఈ కొత్త పథకం ఎటువంటి ప్రభావవంతమైన హామీ లేకుండా సరఫరా ఆధారిత ఉపాధి పథకంగా దీనిని అభివర్ణించింది. జల్ జీవన్ పథకాలు, కోల్డ్ స్టోరేజీల నిర్మాణం వంటి కార్పొరేట్ సంస్థలకు ఆసక్తి ఉన్న గ్రామీణ పనులతో సహా, వి బి రామ్ జీ పథకం కేంద్ర పనుల కేటాయింపుపై ఆధారపడి ఉంటుంది. ఇది గత ఉపాధి హామీ పథకానికి అనుగుణంగా వేతనాలను ఉంచింది, అవి మార్కెట్ రేట్లలో సగం కంటే తక్కువగా ఉన్నాయి. ఇది 125 రోజుల గ్యారెంటీ ఇస్తున్నట్లు చెబుతోంది. కానీ అది రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత. ఇది కేంద్ర కేటాయింపులను కూడా గతంలోని 90% నుండి 60%కి తగ్గించింది. డిసెంబర్ 9, 2021న ఎస్‌కేఎం కు ఇచ్చిన హామీకి అనుగుణంగా కొత్త విద్యుత్ బిల్లు 2025ను ఉపసంహరించుకోవాలని సీఈసీ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నది. ఈ బిల్లు అన్ని క్రాస్ సబ్సిడీలను రద్దు చేసి, నిరుపేద వర్గాలను పూర్తి వాణిజ్య ధరలకు గురిచేస్తున్నది. అంతేకాకుండా, స్మార్ట్ ప్రీ-పెయిడ్ మీటర్లను కూడా పెడతారు. దీనిని రైతాంగం వ్యతిరేకిస్తోంది. వినియోగదారులందరికీ 300 యూనిట్ల ఉచిత విద్యుత్ మంజూరు చేయాలని, సాగునీటికి ఉచిత విద్యుత్ అందించాలని, ధనికుల నుండి నష్టాలను వసూలు చేయాలని ఏఐకేఎంఎస్ డిమాండ్ చేసింది. విద్యుత్ అనేది మానవునికి అత్యవసరం. కంపెనీల లాభాపేక్ష కోసం వారిని చీకట్లోకి నెట్టలేరు. ఈ సమావేశం కొత్త విత్తన బిల్లు 2025ను కూడా వ్యతిరేకించింది. ఈ బిల్లు హానికరమైన జీఎం విత్తనాలతో సహా, పరీక్షించని విదేశీ విత్తనాలు, ఉచిత దిగుమతులను అనుమతిస్తుందని, విత్తనాలను స్వేచ్ఛగా అనుమతిస్తుందనీ. బ్లాక్ మార్కెటింగ్‌పై ఉన్న నిషేధాన్ని తొలగిస్తుందని వివరించింది. ప్రపంచ విత్తన మార్కెట్‌లో 90 శాతాన్ని కేవలం 6 ప్రధాన విత్తన కంపెనీలు నియంత్రిస్తున్నాయి.



భారతదేశ విత్తన సార్వభౌమత్వాన్ని దెబ్బతీసేందుకు మోదీ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు అత్యంత ప్రమాదకరమైనవి. మోదీ ప్రభుత్వం, ట్రంప్ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద అవగాహన మరియు ఆ ఒప్పందాన్ని రైతు అనుకూలమైనదిగా చూపించే ప్రయత్నం, అమెరికా ప్రయోజనాల ముందు మోదీ ప్రభుత్వం దాసోహం అవుతోందని స్పష్టం చేస్తున్నాయని, ఇది భారత వ్యవసాయ 'స్వయం' అభివృద్ధిని నిలుపుకోవడాన్ని దెబ్బతీస్తుందని సీఈసీ కూడా భావించింది. సోయాబీన్, మొక్కజొన్న, పత్తి, ఇథనాల్, డిస్టిల్డ్ డ్రైడ్ గ్రెయిన్స్, కోడి మాంసం, పాలు మరియు పాల ఉత్పత్తులు, ఆపిల్స్‌తో సహా పండ్లు మరియు ఇతర వస్తువుల ఎగుమతులను విస్తరించడానికి ట్రంప్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్న తరుణంలో, దిగుమతి సుంకాలను సగటున 37% నుండి సున్నాకు తగ్గించడం మరియు గతంలో ఉన్న 2.5%కి బదులుగా 18% ఎగుమతి సుంకాన్ని విధించడాన్ని ఆమోదించారు. అన్ని పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) మరియు రుణమాఫీ సమస్యలపై పెండింగ్‌లో ఉన్న పోరాట డిమాండ్లతో పాటు, ఈ విధాన మార్పులకు వ్యతిరేకంగా జరుగుతున్న విధానాలపై అఖిల భారత ఉద్యమాన్ని కూడా విస్తరిస్తామని సీఈసీ. విశ్వాసాన్ని ప్రకటిస్తున్నది. ఈ చర్య సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కె ఎమ్)లోని ఇతర శక్తుల సమన్వయంతో తీసుకోబడినది. భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం దాదాపు రూ. 2 లక్షల కోట్ల విలువైన కార్పొరేట్ రుణాలను మాఫీ చేస్తూ, రైతులను అధిక మరియు పెరుగుతున్న ధరలకు గురిచేస్తోంది. దీనికి తోడు, బీజేపీ నాయకుడు మోదీ వాగ్దానం చేసిన మరియు వారు ఎన్నికలు నిర్వహించే రాష్ట్రాలలో బోనస్‌గా అమలు చేసే ఎం.ఎస్. స్వామినాథన్ కమిషన్ ఫార్ములా ప్రకారం కొనుగోళ్లకు హామీ కూడా ఇవ్వడం లేదు. భారీ స్థాయిలో భూసేకరణ, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర ప్రయోజనాలకు మళ్లించడం వంటి అంశాలను కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) తీవ్రంగా పరిగణించింది. కరోనా సమయంలో స్పష్టమైనట్లుగా, భారతదేశంలోని ప్రజల మనుగడకు వ్యవసాయమే అతిపెద్ద రక్షణగాకవచంగావుంది. ప్రపంచ పోలీసుగా వివరిస్తున్న అమెరికన్ సామ్రాజ్యవాదం, ట్రంప్ ఆధ్వర్యాన యూదు దురహంకార ఇజ్రాయిల్, నేతన్యాహూ కలసి ఇరాన్ పై సాగిస్తున్న అత్యంత దుర్మార్గమైన యుద్ధాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేస్తున్నది.

యుద్ధం వల్ల ఇప్పటికే భారత వ్యవసాయ రంగంతో సహా దేశంలోను, ప్రపంచంలోను ఆర్థిక వ్యవస్థలు ధరలు పెరిగి అతలాకుతలం అవుతున్నాయి. ప్రపంచ శాంతిని నెలకొల్పటానికి మన సరిహద్దుల వరకు వచ్చిన అమెరికా, ఇజ్రాయిల్ దురాక్రమణ యుద్ధాన్ని ఖండించి ఆపాలని కోరుతూ ప్రకటనలు చేయాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నాం. ఖమ్మం పట్టణంలో భూదాన్ భూమిలో ఇండ్లు నిర్మించుకొని గత పది సంవత్సరాలకు పైగా నివాసం ఉంటున్న వారిపై బుల్డోజర్లను పంపి వారి ఇళ్ళను నేరమట్టం చేయటాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వ చర్య చట్ట వ్యతిరేకమని హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులు కూడా రుజువు చేస్తున్నాయి. రాష్ట్రంలోని పేదల పంపిణీ కోసం నిర్దేశించిన భూదాన భూములను అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలుగా కానీ, వ్యవసాయ భూములుగా కానీ వెంటనే పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది. ఈ ఉద్యమానికి, అలాగే కార్పొరేట్ ఆక్రమణల నుండి తమ భూములను, అటవీ సంపదను కాపాడుకోవడానికి గిరిజనులు మరియు ఇతర అటవీ నివాసులు చేస్తున్న పోరాటాలకు బలమైన ఊపునివ్వడానికి అటవీ హక్కుల చట్టం 2006 మరియు పర్యావరణ, అటవీ భద్రతా చట్టం లను సక్రమంగా అమలు చేయడానికి; మరియు గిరిజనలు, రైతులపై జరుగుతున్న అణిచివేతకు వ్యతిరేకంగా బలమైన అఖిలభారత పోరాటాన్ని నిర్మించడానికి "వ్యవసాయాన్ని, కాపాడండి దేశాన్ని రక్షించండి" అనే కేంద్ర నినాదంతో 2026 సెప్టెంబర్ 28 29 మరియు 30 తేదీలలో ఖమ్మంలో జరగనున్న తన నాలుగవ అఖిలభారత మహాసభ కోసం సన్నాహాలను ప్రారంభించాలని సి ఈ సి నిర్ణయించింది. ఈ సమావేశంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సుశాంత్ ఝూ(పశ్చిమ బెంగాల్), రాంబిక్స్ (బీహార్), నిర్భయ సింగ్ (పంజాబ్), బాలచంద్ర సడంగి (ఒరిస్సా), దుర్గాప్రసాద్ (ఆంధ్రప్రదేశ్) జితేందర్ సింగ్ (పంజాబ్), హీరాలాల్ (ఉత్తరప్రదేశ్), చిట్టిపాటి వెంకటేశ్వర్లు (ఆంధ్రప్రదేశ్), వి కోటేశ్వరరావు (తెలంగాణ), ఎం బిక్షపతి (తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు), మండల వెంకన్న (తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), ధరంపాల్ సింగ్ (ఉత్తరప్రదేశ్), శంభు ప్రసాద్ (బీహార్), ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బజ్జూరి వెంకట్రామిరెడ్డి, వై ప్రకాష్ పాల్గొన్నారు.

# ఘనంగా సాంబశివుడి వర్ధంతి

**తెలంగాణ అమరుల కుటుంబాలను గుర్తించాలి**

**మలిదశ ఉద్యమకారుడు మాజీ జెడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్**

**క్రైమ్ మిర్రర్ వలిగొండ:**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో కూనపురి సాంబశివుడి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసి అమరులైన కుటుంబాలను గుర్తించాలని మలిదశ ఉద్యమకారుడు వలిగొండ మాజీ జడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ అన్నారు. గురువారం అమరుడు కూనపూరి సాంబశివుడి 15 వర్ధంతిసందర్భంగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం పోరాటాలుఅనేకమంది బలిదానాలు చేస్తూ త్యాగాలు చేస్తూ అమరులైనటువంటి కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షత వహించిన మలిదశఉద్యమకారుడు సంగిశెట్టి క్రిస్టఫర్ మాట్లాడుతూఅమరులు సాంబశివుడు రాములన్న మానవ చరిత్ర ఉన్నంతకాలం చరిత్రలోనిలిచిపోతారని వారి జ్ఞాపకాలు పదిలంగా ఉంటాయని గుర్తుచేశారు. ఈసమావేశంలో సాంబశివుడు కూతురు స్వర్ణలత కూనపూరి రాములు భార్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కూనపురి కవిత మాజీ సర్పంచ్ కొమురెల్లి సంజీవరెడ్డి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మల వెంకటరెడ్డి ఆంధ్రప్రభ దినపత్రిక,పాత్రికేయులు పడమటి దామోదర్ రెడ్డి ఆంధ్రజ్యోతి పాత్రికేయులు దూలం శ్రీనివాస్,సర్పంచ్ రాపోలు గోపి సర్పంచ్ పడమటి మమత నరేందర్ రెడ్డి,నారి నరసింహ వరమ్మ,మాద శంకర్ కొనపూరి చిన్న శ్రీశైలం ఎమ్మె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.





# గ్రీన్ గ్రోవ్ లో శ్రీరామ నవమి వేడుకలు



**చౌటుప్పల్,మార్చి 26,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శ్రీ సీతారాముల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు రామాయణ ఇతివృత్తం ఆధారంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు సీతారామలక్ష్మణులు, ఆంజనేయ స్వామి వేషధారణలో అలరించి చూపరులను మంత్రముగ్ధులను చేశారు. ఈ వేడుకల్లో గ్రీన్ గ్రోవ్ విద్యాసంస్థల చైర్మన్ వీణా అనిల్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ సాధుపల్లి లక్ష్మి పాల్గొని వారు మాట్లాడుతూ.. "శ్రీరాముని ధర్మనిరతి, క్రమశిక్షణ, ఆదర్శప్రాయమైన జీవనశైలి నేటి విద్యార్థులకు ఎంతో ఆదర్శనీయమన్నారు.పండుగలు కేవలం వేడుకలు మాత్రమే కాదని, మన గొప్ప సంస్కృతీ సంప్రదాయాలను, నైతిక విలువలను భావితరాలకు అందించే వారధులు" అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ముగింపులో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సిబ్బందికి పానకం, వడపప్పు, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు.

# టీడీపీ లోకి చేరికలు

**పార్టీలోకి ఆహ్వానించిన నియోజకవర్గ నాయకులు వెంకటేశ్వర్లు గౌడ్**

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్:** హుజూర్ నగర్ పట్టణంలో గురువారం పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు.పార్టీలో చేరిన జాల వెంకన్న యాదవ్ , పోల గాని శ్వేత , ఐల ఆదిలక్ష్మి , ఎస్కే జాఫర్ లకు తెలుగుదేశం నియోజకవర్గ నాయకులు మండవ వెంకటేశ్వర్లు గౌడ్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా అభ్యున్నతికి కృషి చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమే నన్నారు. డ్వాక్రా సంఘాలు ఏర్పాటు చేయడం , మహిళలకు ఆస్తిలో సమాన హక్కు చట్టాన్ని తీసుకురావడం, ఆర్టీసీ బస్సుల్లో మొట్ట మొదటిసారిగా కండక్టర్ల నియామకం చేపట్టిన చరిత్ర తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ కార్యదర్శి జక్కుల కిరణ్ యాదవ్ , మహిళా నాయకురాలు కాసాని రేణుక గౌడ్ , సీనియర్ పార్టీ నాయకులు ఎం వెంకటపతి రాజు, బీసీ సంఘం నాయకులు పిల్లుట్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# కాలువ దాటడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలువలో ఉన్న పైపులను తొలగించాలన్న ప్రతిపాదనను స్థానిక ఎమ్మెల్యే, అధికారులు విరమించుకోవాలి

**బ్రిడ్జి నిర్మాణం చేయకుండా పైపులను తొలగిస్తే గ్రామ ప్రజలందరూ కలిసి కాలువను పూడ్చడానికి కూడా వెనకాడం**

**సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ**



**భువనగిరి, మార్చి 26(క్రైమ్ మిర్రర్):** భువనగిరి మండలం ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని రైతుల వ్యవసాయ పొలాల మధ్యన నుంచి బస్వాపురం ప్రాజెక్టు నుండి ఇతర ప్రాంతాలకు నీళ్లు వెళ్ళడానికి తవ్విన కాలువను రైతులు, వృత్తిదారులు, గ్రామీణ వ్యవసాయ కూలీలు దాటడానికి, రాకపోకలు కొనసాగించడానికి బ్రిడ్జి నిర్మాణం చేపట్టకుండా కాలువలో ఉన్న పైపులను తొలగించాలన్న ప్రతిపాదనను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి , అధికారులు వెంటనే విరమించుకోవాలి సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ డిమాండ్ చేసినారు. బ్రిడ్జి నిర్మాణం చేయకుండా పైపులను తొలగిస్తే గ్రామ ప్రజలందరితో కలిసి కాలువను పూడ్చడానికి కూడా వెనుకాడబోమని వారు హెచ్చరించినారు. గురువారం భువనగిరి మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో కాల్వపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని, కాలువలో ఉన్న పైపులను అక్రమంగా తొలగించవద్దని గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యవసాయ కూలీలు, వృత్తిదారులతో కలిసి కాల్వ దగ్గర నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రస్తుత ఎమ్మెల్యే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కాల్వ దగ్గర ఆందోళన చేసి ఇప్పుడేమో ఎమ్మెల్యే అయిన తర్వాత బ్రిడ్జి అవసరం లేదు పైపులను తొలగించాలని అనడం ఎట్లా కరెక్ట్ అని అన్నారు. అధికారం కోసం ఒక మాట, అధికారం చేపట్టినంక మరొక మాట మాట్లాడకుండా ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ముత్తిరెడ్డిగూడెం గ్రామంలోని 50 శాతం మంది వ్యవసాయ కూలీలకు, రైతులకు, వృత్తిదారులకు ఉపయోగపడుతున్న గుట్టలు, వ్యవసాయ భూములు, వృత్తిదారుల చేపల కుంటలు కూడా కాలువ అవతలి భాగంలో ఉన్నాయని తెలిపారు. సర్వే నెంబరు 259 లోని ప్రభుత్వ భూమిని గత 60, 70 సంవత్సరాల క్రితం వందమందికి పైగా పేదలకు ఇచ్చారని మరి ఆ భూముల దగ్గరికి కాలువ దాటి ఎలా వెళ్తారని అధికారులను ప్రశ్నించారు. గొర్ల, మేకల పెంపకము దారులు, పాడి రైతులు తమ గోర్లను, మేకలను, బర్లను, ఆవులను రోజు మేత మేపడానికి కాలువ దాటి వెళ్తారని మరి వాళ్లు కూడా ఎక్కడనుండి వెళ్లాలని అడిగారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం కాల్వపై బ్రిడ్జిని నిర్మాణం చేపడతామని కాలమెల్లదీసినారని, ఈ ప్రభుత్వం కూడా రెండు సంవత్సరాల నుండి ఇదిగో అదిగో బ్రిడ్జి అని చెప్పి ఇప్పుడేమో మాట తప్పుతున్నారని విమర్శించారు. బ్రిడ్జి నిర్మాణం చేయకుండా ప్రజలను ఇబ్బందుల పాలు చేసే పనులను చేపడితే చూసుకుంటూ ఊరుకునే ప్రసక్తి లేదని అవసరమైతే గ్రామ ప్రజలందరం కలిసి కాలువనే పూడుస్తామని నర్సింహ హెచ్చరించారు. గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ రాంపల్లి కృష్ణ , మాకోల్ల సత్యం మాట్లాడుతూ ఇప్పటికే చాలామంది రైతులు కాలువ కోసము తమ భూములను కోల్పోయినారని అన్నారు. ఉన్న భూముల దగ్గరికి కూడా పోకుండా దారి లేకపోతే ఎలా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా కలెక్టర్ బాధ్యత తీసుకొని కాల్వపైన బ్రిడ్జి నిర్మాణము చేపట్టాలని, బ్రిడ్జి నిర్మాణం తర్వాతనే కాలువలో ఉన్న పైపులను తొలగించాలని వారు కోరినారు. లేకపోతే ఆందోళన, పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించినారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గ్రామ ఉప సర్పంచ్ అందె మల్లేశం, వార్డు మెంబర్లు జక్కుల మల్లేశం, కొండమడుగు అశోక్, గజ్జి కవిత కుమార్, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు కొండా అశోక్, సిపిఎం శాఖ కార్యదర్శి కూకుట్ల కృష్ణ కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు, రైతులు, వ్యవసాయ కార్మికులు గోదాల వెంకటరెడ్డి, శెట్టి ఐలయ్య, కొండ పాండు, ఎంకర్ల పాండు, వీరేశం, రాజు, నరేష్, కొండమడుగు పోశయ్య, జహంగీర్, ఎడ్ల కిష్టయ్య, ఏశమైన నరసమ్మ, కూకుట్ల మల్లమ్మ, ఎడ్ల సరూప, కర్రె లక్ష్మి, కొండ మహేశ్వరి, నవ్య, రాగుల లక్ష్మి, పసుల కావ్య, ఏశమైన మంజుల తదితరులు పాల్గొన్నారు.

# 28న చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**సిఐటియు మండల కన్వీనర్ పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపు**

**ఖమ్మం ( క్రైమ్ మిర్రర్ బ్యూరో):** ఆశా వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నేలకొండపల్లి మండలంలోని చెరువుమాదారం పిహెచ్సి సెంటర్ నందు సిఐటియు ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా చేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్ కు 28న హైదరాబాద్ వెళ్లేందుకు ఆశ వర్కర్లకు అనుమతి ఇవ్వాలని, సమస్యలతో కూడిన మెమోరాండం అందించారు. అనంతరం సిఐటియు జిల్లా నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. ఆశా వర్కర్లకు అందించాల్సిన వేతనాలు, పారితోషికాలు నెలల తరబడి పెండింగ్ లో ఉన్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస వేతన చట్టం ప్రకారం 18 వేల రూపాయలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత చెల్లించాలని, 50 లక్షల రూపాయల ప్రమాదభీమా చెల్లించాలని, ప్రతి నెల ఒకటో తేదీన వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల మండల అధ్యక్షురాలు జి జ్యోతి, హసీనా, ప్రభావతి, పాపమ్మ, నాగమణి, జ్యోతి, సుశీల, ప్రియదర్శిని, విజయ, కవిత, స్వప్న, శ్రావణి, త్రివేణి, పాపమ్మ, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



# కోర్టు బారసోసియేషన్ అధ్యక్షుడిగా తాడూరు పరమేష్ ఎన్నిక



**చౌటుప్పల్, మార్చి 26, క్రైమ్ మిర్రర్:** యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ కోర్టు బారసోసియేషన్ కు గురువారం నిర్వహించిన ఎన్నికలలో 37 మంది న్యాయవాదులు పాల్గొన్నారు. ఎన్నికలలో చౌటుప్పల్ కోర్టు బారాసోసియేషన్ అధ్యక్షుడిగా తాడూరి పరమేష్, ప్రధాన కార్యదర్శిగా పడమటి మహిపాల్ రెడ్డి,సహాయ కార్యదర్శిగా మక్తాల నరసింహ,ఉపాధ్యక్షులుగా పిట్టల బిక్షమయ్య ఏకగ్రీవం, కోశాధికారి అల్లి స్వాతి ఏకగ్రీవం, లైబ్రరీ సెక్రెటరీ నర్రి స్వామి ఏకగ్రీవం, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ దేశ గోని శ్రీశైలం ఏకగ్రీవం, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా ఎండి. ఖయ్యూం పాషా, పిల్లలమర్రి కిరణ్ లు ఏకగ్రీవం గా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారులు రాధాకిషన్ రావు, కానుగుల వెంకటయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా బారాసోసియేషన్ నూతన అధ్యక్షుడు తాడూరి పరమేష్ మాట్లాడుతూ... తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజకీయ పార్టీలకు అతీతంగా మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

- **తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం జిల్లా :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర చైర్మన్ ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ సంఘాలలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున హాజరై మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు . కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వేసి హామీలను నెరవేరుస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా ఎటువంటి కదలిక లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని ఉద్యమ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , లింగన బోయిన సతీష్ , నేలవెల్లి వెంకటేశ్వర రావు , భూక్య శ్రీనివాస్ నాయక్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డే బోయిన వరలక్ష్మి , మీగడ రామారావు , కొట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .



# సిపిఎం కార్యాలయాలు సామాజిక దేవాలయాలు

- **తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు ఉన్నం వెంకయ్య**
- **ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం**



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ బ్యూరో):** సిపిఐ(ఎం) కార్యాలయాలు, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలకే పరిమితం కాకుండా విస్తృతమైన సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సామాజిక దేవాలయాలుగా వర్ధిల్లుతూ ప్రజల ఆదరాభిమానాలను పొందడం అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర ఫ్రీడమ్ ఫైటర్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు ఉన్నం వెంకయ్య, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షులు గెల్లా జగన్మోహన్రావు, సత్యసాయి సేవా సమితి చైర్మన్ గెల్లా వెంకటరమణగుప్తా అన్నారు. గురువారం నేలకొండపల్లి సిపిఐ(ఎం) కార్యాలయంలో ఎన్ జి ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతక్కి వెంకటరమణ రాజ్యలక్ష్మి కుటుంబ సభ్యుల సహకారంతో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన ఉన్నం వెంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు ఆధ్వర్యంలో సిపిఐ(ఎం) కార్యాలయంలో గత మూడు సంవత్సరాలకు పైగా నెల నెల వైద్య శిబిరం, మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం, యువతకు కంప్యూటర్ శిక్షణ కేంద్రం వంటి సేవా కార్యక్రమాలతో పేదలకు అండగా నిలవడం, వారి అభివృద్ధికి దోహదపడటం సంతోషకరమన్నారు. వృద్ధాప్యంలో కన్న తల్లిదండ్రులనే సరిగా పట్టించుకోలేని కొడుకులు ఉన్న ప్రస్తుత సమాజంలో పేద ప్రజల సమస్యల పరిష్కారం, వారి బాగోగుల కోసం ఎన్జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యం సేవా కార్యక్రమాలను నిర్వహించడం స్ఫూర్తిదాయకమన్నారు. వారు నిర్వహించే సేవ కార్యక్రమాలలో తాము కూడా భాగస్వాములు కావడం గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో ఎన్జీఆర్ ఫౌండేషన్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి రామిరెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, రచ్చ నరసింహారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, ఏటుకూరి వెంకటరామారావు, వల్లంచెట్ల భాస్కరరావు, చెరువు నరసింహారావు, పాలడుగు పూర్ణచంద్ర ప్రసాద్, కొంగర నారాయణరావు, మాటూరి శేషగిరిరావు, దండా సూర్యనారాయణ, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, మందడపు శ్రీనివాసరావు, ఎస్ కే జమాల్, మంకెనపల్లి నరసింహారావు, ఏలూరి కోదండ రామారావు, కొత్త సోమశేఖర్, కాశబోయిన శ్రీను, గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి పుష్పలత, తానీష, కోడూరు వెంకటాచారి, కొత్తూరు వెంకటాచారి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, పాలేరు డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మారుతి కొండలరావు, నందిగామ కృష్ణ, ఉపాధ్యక్షులు దేగల వెంకటేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు గాదె వెంకటేశ్వరరావు, కాల్వకోటేశ్వరరావు, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు శానం వీరబాబు, సామల మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ రాంబాబు ఇళ్ల స్థలాల పోరాటానికి మద్దతు

- **ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి**
- **బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు**
- **జర్నలిస్ట్ యూనియన్ లు ఇళ్ల స్థలాల పోరాటానికి మద్దతుగా రావాలి**
- **వర్కింగ్ జర్నలిస్ట్ అందరూ ఐకమత్యంతో పోరాడి ఇళ్ల స్థలాలు సాధించుకోవాలి**

**క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి నేలకొండపల్లి మార్చి 26 :** నేలకొండపల్లి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత పదకొండు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టిన సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబు కు బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్ట్ రాంబాబును గురువారం కలిసి బొడ్డు బాబురావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బొడ్డు బాబురావు.. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తన మేనిఫెస్టోలో పెట్టిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఖమ్మంలో ప్రభుత్వం ఏర్పడక ముందే ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇండ్లు కూడా కట్టించి ఇస్తామని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డితో పాటు మిగతా ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క లు ఇచ్చిన హామీలను కూడా ఆయన గుర్తు చేశారు. కానీ జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాలు ఇచ్చిన పరిస్థితి లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 23.02 ఎకరాల భూమిని జర్నలిస్టులకు కేటాయించినప్పటికీ ఈ ప్రభుత్వం ఇవ్వడానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి జాప్యం చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల భూమిలో ప్రభుత్వ భూమి పేరుతో బోర్డు పెట్టి ఆ మంత్రే కబ్జా చేస్తున్నాడా అనే అనుమానాన్ని కూడా వ్యక్తం చేశారు. అలా చేయకపోతే జర్నలిస్టులకు ఎప్పుడో కేటాయించే వారని పేర్కొన్నారు.న్యాయబద్ధంగా వారికి కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇప్పించాలని, అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అక్రిడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డుల ఆలస్యం తన అసమర్థతకు నిదర్శనమన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే రేపటి భవిష్యత్తు ప్రశ్నార్థకమే అన్నారు. వాడుకొని పదే పదే హామిలిచ్చి జర్నలిస్టులను మోసం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విమర్శించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా జర్నలిస్ట్ రాంబాబు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు తెలిపి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇచ్చిన అమలు చేయాలని ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా మంత్రులను కోరారు. గత పదకొండు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ జర్నలిస్టు రాంబాబుకు జర్నలిస్టు యూనియన్లు మద్దతు తెలిపి ఆయన పోరాటంలో భాగస్వామ్యమై ఇండ్ల స్థలాలు సాధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా రాంబాబుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి విజయం సాధించాలని బొడ్డు బాబూరావు ఆకాంక్షించారు.



# ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలి

**క్రైమ్ మిర్రర్, మంగపేట:** మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ వెంటనే సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అభివృద్ధి ఏర్పాట్ల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దేవస్థానానికి దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తుంటారని,వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని రకాల వసతులు కల్పించాలని అన్నారు. ప్రధాన ఆర్చి నిర్మాణం, రోడ్డు విస్తరణ, కళ్యాణ కట్ట, కళ్యాణ మండపం, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, ఇతర ఆలయ అభివృద్ధి పనులపై త్వరితగతిన నివేదికలు రూపొందించాలని పేర్కొన్నారు. ఆచార సాంప్రదాయాలకు ఆటంకం కలగకుండా ఆలయ అభివృద్ధి చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్



ఆర్కిటెక్ బృందం, దేవాదాయ శాఖ డి.ఈ రమేష్ బాబు,తహశీల్దార్ తోట రవీందర్, ఆలయ ఈవో మహేష్, ఎంపీడీవో బద్రు నాయక్, ఆలయ అర్చకులు,సంబంధిత అధికారులు,దేవస్థానం మాజీ చైర్మన్లు సురేష్, సమ్మయ్య స్థానిక గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రినిటీలో ఘనంగా శ్రీరామ నవమి వేడుకలు

**చౌటుప్పల్,మార్చి 26,క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పురపాలక కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల్లో గురువారం శ్రీరామనవమి వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై శ్రీ సీతారాముల చిత్రపటాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు రామాయణ ఇతివృత్తం ఆధారంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, భక్తి గీతాలు, నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు సీతారామలక్ష్మణులు, ఆంజనేయ స్వామి వేషధారణల్లో అలరించి చూపరులను మంత్రముగ్ధులను చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ.. "శ్రీరాముని ధర్మనిరతి, క్రమశిక్షణ, ఆదర్శప్రాయమైన జీవనశైలి నేటి విద్యార్థులకు ఎంతో ఆదర్శనీయమన్నారు. పండుగలు కేవలం వేడుకలు మాత్రమే కాదని, మన గొప్ప సంస్కృతీ సంప్రదాయాలను, నైతిక విలువలను



భావితరాలకు అందించే వారధులు" అని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమం ముగింపులో వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సిబ్బందికి పానకం, వడపప్పు, తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**పలు గ్రామాల్లో ఉపాధి హామీ కూలీల సంతకాల సేకరణ**

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించాలని కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,కేకేసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ టి రాజశేఖర్ రెడ్డి లు అన్నారు. చిట్యాల మండలం గురువారం నాడు పెద్ద కాపర్తి,పిట్టంపల్లి,వెలిమినేడు గ్రామాలలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పేరు మార్చడానికి వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలతో సంతకాల సేకరణ చేయించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఇటీవల కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పేరు మారుస్తూ వి బి జి రామ్ జి పేరు మీద నూతన చట్టాన్ని తీసుకురావడంతో ద్వారా ఉపాధి హామీకులకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. తక్షణమే వి బి బి జి రామ్ జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి ఉపాధి హామీ కూలీలకు అండగా నిలవాలని అన్నారు. ఉపాధి హామీ పథకం వలన గతంలో ప్రజలు సంవత్సరానికి 100 రోజుల పని హక్కు ఉండేదని కానీ ఇప్పుడు నూతనంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ద్వారా కూలీల పని అవకాశాలు తగ్గి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని పోరాడుతున్నారని ఆయన పోరాటానికి మనందరం మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు,పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకన్న,పిట్టంపల్లి సర్పంచ్ అందే అందాలు రాములు, వెలిమినేడు ఉపసర్పంచ్ అంతటి స్వప్న సత్తయ్య గౌడ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కోనేటి యాదగిరి,మాజీ పిఏసిఎస్ చైర్మన్ ఏనుగు రఘుమా రెడ్డి,నాయకులు అంతటి






నరసింహ గౌడ్,పల్లపు బుద్ధుడు, సైదులు, నీలకంఠం లింగస్వామి,అద్దెల లింగారెడ్డి,సుర్కంటి సత్తిరెడ్డి,కృష్ణయ్య మైనార్టీ సెల్ జిలాని,మున్న జానీ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తా!

**సింగం పల్లి సర్పంచ్ సత్యం**

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** గ్రామ ప్రజల సహకారంతో సింగంపల్లి గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ సత్యం తెలిపారు. రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్ మండలం సింగంపల్లి గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. గ్రామంలో ఏపుగా పెరిగిన కంపచెట్లు, పొదలను జెసిబీ సహాయంతో తొలగించి శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని సత్యం తెలిపారు.

# రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత

**ట్రినిటీలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన**

**చౌటుప్పల్ ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు**

**చౌటుప్పల్,మార్చి 26, క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వాహనాలలో రహదారిపై ప్రయాణించేటప్పుడు రహదారి నిబంధనలు పాటిస్తూ జీవితాన్ని రక్షించుకోవాలని ట్రాఫిక్ ఎస్ఐ ఆంజనేయులు విద్యార్థులకు తెలిపారు. గురువారం పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ పై అవగాహన కార్యక్రమంను ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రమాదల నివారణపై ట్రాఫిక్ పోలీస్ సిబ్బందితో ఎస్ఐ ఆంజనేయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారించడానికి రోడ్డుపై ప్రయాణం చేసేటప్పుడు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటించాలని తమ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని తెలిపారు. తల్లిదండ్రులు, తమ సోదరులు ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్, కారు లో ప్రయాణం చేసేవారు సీట్ బెల్ట్ ధరించాలని విద్యార్థులు తెలపాలన్నారు. విద్యార్థులు ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. నిర్దేశిత వేగ పరిమితులను పాటించాలని, మలుపుల వద్ద విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు అన్ని వైపులా చూసుకొని దాటాలని తెలిపారు. చరవాణిలో మాట్లాడుతూ వాహనం నడపడం ప్రమాదకరమని విద్యార్థులు గ్రహించాలని తెలిపారు. 21 సంవత్సరాల దాటిన యువత తప్పనిసరిగా లైసెన్సును విధిగా తీసుకోవాలని తెలిపారు. అలాగే తప్పుదారి డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు ట్రాఫిక్ నియమాలను తాము పాటించడంతో పాటు ఇతరులను కూడా పాటించేలా చేయాలని ఇది తమ బాధ్యతగా గుర్తించాలని తెలిపారు." ఒక చిన్న ట్రాఫిక్ ఉల్లంఘన ఒక ప్రాణాన్ని అంతం చేయగలదు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత "అని తెలిపారు. విద్యార్థులు రోడ్డు దాటేటప్పుడు సిగ్నల్స్ వద్దనే రోడ్డు దాటాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు, రవాణా శాఖలకు ప్రతి పౌరుడు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవీబీ కృష్ణరావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# సనాతన ధర్మం వెలుగు చూసింది... క్రిష్ణ గిరి పాదాల గుట్ట మహిమ భక్తులకు తెలిసింది.

- అంగరంగ వైభవంగా శ్రీ రాధాక్రిష్ణ గోమాత ఆలయ క్షేత్రం ప్రారంభోత్సవం.
- చందిప్ప మరకత శివలింగ నామకరణ, పునరుద్ధరణ శ్రీకారకుడు, కోటి దీపోత్సవ రాష్ట్ర స్థాయి ఆవార్డు గ్రహీత, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** యథో క్రిష్ణ తథో జయ... క్రిష్ణం వందే జగత్ గురుం.... రాధాక్రిష్ణ గోమాతాల విగ్రహ స్థాపన దైవ కార్యక్రమాల్లో భక్తుల హృదయాల నుండి వెల్లి విరిసిన ఈ దైవ నామాలతో క్రిష్ణగిరి పాదాల గుట్ట ప్రాంతం మారుమోగింది. వివరల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా, నావాబ్ పేట్ మండలం, గుబ్బడి పత్తపురం గ్రామంలో శ్రీ రాధాక్రిష్ణ గోమాత విగ్రహ స్థాపనలు ఈ నెల 24,25 తేదీలో వేద మంత్రోచ్చరణల మధ్య నాని పంతులు ఆద్వర్యం లో ఘనంగా జరిగిగాయి. 26వ తేదీ గురువారం నాడు ముగింపు కార్యక్రమాలు కన్నుల పండగగా జరిగాయి. సనాతన ధర్మం, పురనాతన ఆలయాల వైభవాన్ని నేటి సమాజానికి చూపాలన్న ఆశయంతో, చందిప్ప మరకత శివలింగ నామకరణ, పునరుద్ధరణ శ్రీకారకుడు, కోటి దీపోత్సవ రాష్ట్ర స్థాయి ఆవార్డు గ్రహీత, శంకర్ పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ తన ఫౌండేషన్ సభ్యులు వేణేంద్ర, కార్తీక్ లతో ఆ గ్రామానికి వెల్లి గ్రామస్తులతో మాట్లాడి సంవత్సర కాలం కృషి చేసి హిందూ హైదవ ధర్మం గొప్పతనాన్ని చాటి చెప్పి, ఈ రాధాక్రిష్ణ ఆలయాన్ని నిర్మింప చేయడం లో తమ ఫౌండేషన్ సభ్యుల విరాళాలతో పాటు గ్రామస్తులు, దాతల విరాళాలు ఇచ్చేలా కృషి చేయడం జరిగింది. అందులో భాగంగా జగద్గురు అయిన శ్రీ క్రిష్ణుని క్రిష్ణగిరి పాదాల గుట్ట పూజలుకు మల్లీ నోచుకుంది. ఈ దైవ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సామ్యూల్, ఉప సర్పంచ్ అక్బర్, గ్రామ పెద్దలు రామలక్ష్మయ్య, భూపతిరెడ్డి, జంగయ్య ముదిరాజ్, నీల్ల జంగయ్య, మాజీ సర్పంచ్ రాంచంద్రయ్య, సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్.నరేష్ కుమార్, ఉపాధ్యక్షులు జైరాంరెడ్డి, కార్తీక్, జనరల్ సెక్రటరి వేణేంద్ర, రావుల పల్లి రాజు, శ్రీశైలం గౌడ్, సత్తయ్య, పలు గ్రామాల సర్పంచులు, వికారాబాద్ జిల్లా బీజేపీ పార్టీ మాజీ అధ్యక్షులు సదానంద రెడ్డి, నావబ్ పేట్ మండల్ బీజేపీ పార్టీ అధ్యక్షుడు చంద్రకాంత్, కళ్యాణ్ పంతులు, వీఆర్ఓ వెంకటయ్య, గ్రామ యువకులు సహకారం అందించి పాల్గొన్నారు. చిన్న పిల్లలకు భగవద్గీత పుస్తకాల పంపిణి, భజనలు, గీతా పారాయణాలు జరిగాయి.

# కొడుకు భవిష్యత్ కోసం తల్లి భిక్షాటన

- పేదరికం లెక్కచేయకుండా కొడుకు చదువుకై కృషి
- నాగమ్మ ఆశయం కు పలువురి అభినందన
- దాతలు స్పందించి నాగమ్మ కుటుంబాన్ని ఆదుకోవాలి
- బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్
- విద్యార్థి భవిష్యత్తుపట్ల ఆమె అంకితభావం అభినందనీయం..
- ప్రధానోపాధ్యాయులు బట్టు మధు



**క్రైమ్ మిర్రర్ , నేరేడుచర్ల :** పేదరికంలో మగ్గుతున్నా కొడుకును బాగా చదివించాలన్నది నాగమ్మ ఆకాంక్ష.నేరేడుచర్ల మండలంలోని లాల్ లక్ష్మీపురం గ్రామానికి చెందిన దుద్దుళ్ళ నాగమ్మ ఒక పేదమహిళ తన కుమారుడైన అయ్యప్ప ను చదివించుకునేందుకు ప్రతిరోజు గ్రామము నుండి నేరేడుచర్లకు వస్తుంది గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోయినప్పటికీ ఆటోలోనే ప్రతిరోజు వచ్చి కుమారుడిని చదివిస్తుందని, అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందుల వల్ల ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి చదివిస్తోంది ,సాయంత్రం వరకు వీధుల్లో బిక్షాటన చేసి వచ్చిన చిల్లరడబ్బులతో జీవనం సాగిస్తోంది .ఆటో కిరాయిలు కుటుంబ ఖర్చులు నానాటికి పెరుగుతుండడంతో కటికదరిద్రం అనుభవిస్తూ కూడా తనకుమారుడిని చదివించాలనే ఆమె పట్టుదల తపన ఆశయాన్ని ప్రతి ఒక్కరూ అభినందిస్తూన్నారనీ ఆ తల్లి పట్టుదలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాని బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. గురువారం నేరేడుచర్ల పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి దుద్దుల్ల అయ్యప్ప తల్లి అయిన దుద్దుల్ల నాగమ్మకు అభినందన పూర్వక సత్కారం జరిపారు .అనంతరం వారు మాట్లాడుతూ సమాజంలోని దాతలు స్పందించి ఆ మాతృమూర్తి కుటుంబానికి తగు సహాయమందించి, దూరం నుండి వచ్చే ఇలాంటి పేద విద్యార్థుల సౌకర్యం కోసం వాహన సదుపాయాలు కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఆయన కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థి తల్లి నాగమ్మ ప్రతి రోజు పాఠశాలకు విద్యార్థిని తీసుకుని రావడం, తీసుకువెళ్లడంపట్ల విద్యార్థి చదువు, భవిష్యత్తుపట్ల ఆమె అంకితభావం అభినందనీయమని, తల్లిదండ్రులు తమ పిల్లల చదువులు, క్రమశిక్షణ, భవిష్యత్తుకోసం నిబద్ధతతో కృషి చేయాలని నాగమ్మ లాంటి తల్లులు ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని,ఉపాధ్యాయులు, తకెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

**హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి వివరణ:** లింగపూర్ లొ దళిత యువకుడు నాయికోటి ప్రభు కిరణ్ (20) మృతిపై క్రైమ్ మిర్రర్ ప్రతినిధి హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి వివరణ వివరణ కోరగా ఆయన స్పందించారు. మృతిని మరణానికి గల కారణాలు తెలియ రాలేదని మృతుని పోస్టు మార్టిమ్ రిపోర్టు వచ్చాక తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి తెలిపారు.





## చెత్త సేకరణలో అందరూ సహకరించాలి..

**సైబరాబాద్ క్రైమ్ మిర్రర్ :** రివ్యూ మీటింగ్ శేరిలింగంపల్లి జోన్ మీటింగ్ హాల్ లో కమిషనర్ శ్రీజన ఐఎఎస్ అధ్యక్షతన జరిగింది.ముఖ్యంగా ఇంటి ఇంటి చెత్త సేకరణలో భాగంగా ప్రతి ఇంటి నుంచి నేరుగా చెత్త తీసుకునే కార్యక్రమాన్ని ఇంకా విజయవంతం చేయాలని నిర్ణయించారు. అదేవిధంగా కమర్షియల్ ఎస్టాబ్లిష్మెంట్ లో భాగంగా ప్రతి షాపు యజమాని ఆటో డ్రైవర్ కు చెత్త ఇచ్చే విధంగా చేయాలని లేనిచో పెనాల్టీ విధించాలి అని నిర్ణయించారు. మరియు అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని సూచించారు. ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుధ్య కిచర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో ఇంజనీరింగ్ కి సంబంధించినటువంటి పలు సమస్యలపై కూడా మాట్లాడారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఎప్పటికప్పుడు ప్రతి పనిని లోతుగా పర్యవేక్షించి అమలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జి శ్రీజన ఐఎఎస్ మాట్లాడుతూ.. ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉన్నందున ఆ స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు. ఈ మీటింగ్ లో జోనల్ కమిషనర్ హేమంత్ బోర్కడే ఐ ఎ ఎస్ శేరిలింగంపలీ జోన్, అపూర్వ చౌహాన్ ఐ ఎ ఎస్ కూకట్పల్లి జోన్, అన్ని జోన్స్ కి సంబంధించిన ఆల్ డిప్యూటీ కమిషనరులు, ఆల్ డిఈ, ఎస్ డబ్ల్యుఎంఎస్ లు పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**క్రైమ్ మిర్రర్, పాలకీడు:** పాలకవీడు మండలం బొత్తలపాలెం గ్రామంలోని పీఎంశ్రీ ఎంపీపీస్ బొత్తలపాలెం పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులుగా, ఉపాధ్యాయులుగా,కలెక్టర్ గా టంగుటూరి భవ్యశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారిగా కడప అవంతిక, ఎంపీపీగా పోతుగంటి యామిని, ఎంపీడీఓ గా పాలకట్ల వర్షిత, మార్తా సాయిరాం, ఎమ్మార్వో గా నాగేల్లి జగన్, పోతుగంటి మను, మండల విద్యాశాఖ అధికారిగా బొమ్మకంటి మహాలక్ష్మి, ప్రధానోపాధ్యాయులుగా షేక్ సన, పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ యొక్క ప్రతిభను ప్రదర్శించి చాలా చక్కగా విద్యార్థులకు పాఠాలు చెప్పారు. ఈ కార్యక్రమం వలన పిల్లలలో వున్నా నీగుడమైన శక్తి బయటకు వస్తుందని, విద్యార్థులు తమ భవిష్యత్ లో ముందుకు వెళ్ళడానికి,మంచి స్థాయికి వెళ్ళడానికి ఇప్పుడు వారు చేసే రోల్ అనేది చాలా ఉపయోగపడుతుంది అని ప్రధానోపాధ్యాయులు ప్రగడ శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.